జెండా వందనం చేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్



అభివృద్ధి, సంక్షేమంతో ప్రగతి బాట



మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

అన్ని రంగాల్లో జిల్లా ముందంజ

- పారిశ్రామిక రంగానికి పెద్దపీట
- విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అధిక నిధులు
- రూ.128.05 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు
- గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడి



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే బండారు

అనకాపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా జిల్లా ప్రగతి పథంలో పయనిస్తోందని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆమె జిల్లాలో ప్రగతిని వివరించారు. జిల్లాలో పీఎం కిసాన్ పథకం కింద 1.9 లక్షల మంది రైతులకు రూ.75.79 కోట్ల పెట్టుబడి సహాయం కింద అందించామన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా 737 గ్రామాల్లో 50,202 మంది రైతులతో ముఖాముఖి చర్చించామని, ఉద్యాన శాఖ ద్వారా రూ.2.52 కోట్ల వ్యయంతో ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. మత్స్యశాఖ ద్వారా తాండవ, రైవాడ రిజర్వాయర్లలో 10 లక్షల చేప పిల్లలను విడుదల చేసినట్టు చెప్పారు. పూడిమడక వద్ద రూ.389 కోట్లతో ఫిషింగ్ హార్బర్ మంజూరు చేశామన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ పింఛన్ పథకం ద్వారా 2.58 లక్షల మంది లబ్ధిదారులకు ప్రతి నెలా రూ.107.59 కోట్లు ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. 2024-25 సంవత్సరానికి జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు రూ.1,070.71 కోట్లు, స్త్రీనిధి ద్వారా రూ.137.77 కోట్లు రుణాలు మంజూరు చేసినట్టు చెప్పారు. సుమారు 2,787 మంది మహిళలకు రూ.44 కోట్లు రుణాలు అందజేశామని తెలిపారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా 2.94 లక్షల వేతనదారులకు 1.02 కోట్ల పనిదినాలు కల్పించే దిశగా రూ.214 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టేందుకు ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.15.88 కోట్లతో 793 గోకులాల షెడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



మొదటి బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం

పరిశుభ్రతకు ప్రాధాన్యం

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మూడో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 4,639 పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లాలో ఆరు ట్రైబల్ సబ్ ప్లాన్ మండలాల్లో బాల సంజీవని పథకం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నామని, ఇందుకు రూ.60.28 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల సంక్షేమానికి రూ.59 లక్షలు మంజూరు చేశామన్నారు. పాఠశాల విద్యా ప్రగతికి పెద్దఎత్తున నిధుల ఖర్చు చేస్తున్నామని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా జిల్లాలో 1,407 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 94,543 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1,611 మంది లబ్ధి పొందగా, రూ.81 లక్షలు వెచ్చించినట్టు పేర్కొన్నారు. తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం ద్వారా 6,729 మంది బాలింతలను 21 వాహనాలతో ఆస్పత్రుల నుంచి ఉచితంగా ఇళ్లకు చేరవేశామన్నారు.

పారిశ్రామిక రంగ అభివృద్ధి


జిల్లాలో 2024-25 సంవత్సరంలో రెండు భారీ పరిశ్రమలు రూ.542 కోట్ల పెట్టుబడితో స్థాపించి 3,100 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని కలెక్టర్ తెలిపారు. మరో 26 పరిశ్రమలు సుమారు రూ.2.56 లక్షల కోట్ల పెట్టుబడులతో రూ.1.33 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లాలో పీఎంఈజీపీ పథకంలో భాగంగా 55 యూనిట్ల లక్ష్యంగా పెట్టుకొని 193 యూనిట్లకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేశామన్నారు. పూడిమడకలో రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడితో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రో ప్రాజెక్టుకు రూ.1,200 ఎకరాలు భూమి కేటాయించినట్టు చెప్పారు. నక్కపల్లిలో రూ.1,800 కోట్ల పెట్టుబడితో బల్క్ డ్రగ్ పార్క్ కోసం సుమారు 2002 ఎకరాలు భూమి కేటాయించామన్నారు. నక్కపల్లిలో రూ.55,964 కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ స్టీల్ కంపెనీకి 2,200 ఎకరాలు భూమి కేటాయించామని పేర్కొన్నారు. రాంబిల్లి మండలంలో రూ.500 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ ప్రైవేటు కంపెనీకి 100 ఎకరాలు కేటాయించినట్టు తెలిపారు.

పల్లెల్లో పండుగ

ప్రభుత్వ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రూ.128.05 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఆర్ అండ్ బీ రోడ్లకు రూ.8.80 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.55.46 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 వికసిత్ భారత్ కింద జిల్లాలో 15 శాతం జీడీపీ వృద్ధి లక్ష్యంగా పెట్టుకొని రాబోయే కాలంలో కార్యక్రమాలు చేడుతున్నామన్నారు. జిల్లాలో పోలీసు, మాదక ద్రవ్యాలను నిర్మూలించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాను ... మిగతా 6వ పేజీలో

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..

- కోట్నివీధి సీతారామాలయ కల్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమం రేపు
- ఉదయం 10 గంటలకు ప్రారంభం
- ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య వారధి



అనకాపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు మధ్య వారధిగా 'ఆంధ్రజ్యోతి' నిర్వహించతలపెట్టిన 'అక్షరం అండగా... పరిష్కారమే అజెండాగా' కార్యక్రమం ఈ నెల 28న అనకాపల్లి కోట్నివీధిలోని రామాలయం కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జరగనుంది. ఈ కార్యక్రమంలో కోట్నివీధి, లక్ష్మీనారాయణ నగర్‌లలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో చర్చ జరగనుంది.

జిల్లా కేంద్రమైన అనకాపల్లి పట్టణం జీవీఎంసీ పరిధిలోని కోట్నివీధి, లక్ష్మీనారాయణ నగర్‌లో పలు సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కోట్నివీధి, లక్ష్మీ నారాయణ నగర్‌లలో ప్రధానంగా మురుగు కాలువల వ్యవస్థ అధ్వానంగా మారి ప్రజలు అవస్థలు పడుతున్నారు. వీధుల్లో కనీసం చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం దర్శనమిస్తున్నది. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యలకు 'ఆంధ్రజ్యోతి' పరిష్కారం చూపనున్నది. అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజల వద్దకు తీసుకు వెళ్లనుంది. ప్రజలు తమ సమస్యలను నేరుగా వారికే చెప్పుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ కార్యక్రమానికి 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి చినతల్లి, అధికారులు హాజరుకానున్నారు.

జోరుగా మాంసం విక్రయాలు

గుట్టు చప్పుడు కాకుండా మద్యం అమ్మకాలు

- గణతంత్ర దినోత్సవం నాడు విక్రయాలు జరపవద్దని అధికారులు ఆదేశించినా బేఖాతరు



అచ్యుతాపురంలో బహిరంగంగా మాంసం విక్రయిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం/ఎలమంచిలి/కృష్ణాదేవిపేట/ఎస్.రాయవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గణతంత్ర దినోత్సవం నాడు కూడా మాంసం, చేపల విక్రయాలు జోరుగా సాగాయి. ఆదివారం మాంసం దుకాణాలు, చేపల మార్కెట్లు కిటకిటలాడాయి. అచ్యుతాపురం, ఎలమంచిలి, కృష్ణాదేవిపేట, ఎస్.రాయవరంలో యథేచ్ఛగా అమ్మకాలు జరిగాయి. అచ్యుతాపురంలో మద్యం దుకాణాల నిర్వాహకులు గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు సాగించారు. సాధారణ రోజుల కంటే ఆదివారం అధిక ధరకు మద్యాన్ని విక్రయించారు. ఎలమంచిలి పట్టణంలో బహిరంగంగానే మాంసం విక్రయాలు జరిగాయి. పట్టణంలోని హోటళ్లలో నిత్యం మాదిరిగానే చికెన్, మటన్ వంటకాలను విచ్చలవిడిగా విక్రయించారు. పట్టణంలోనే కాకుండా మునిసిపల్ వార్డులు కొక్కిరాపల్లి, పెదపల్లి, తదితర ప్రాంతాల్లో ఎప్పటిలాగానే వీటిని విక్రయించారు. కృష్ణాదేవిపేటలో మాంసం, చేపల విక్రయాలు జోరుగా సాగాయి. ఎస్.రాయవరం అడ్డరోడ్డులో మాంసం విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. గణతంత్ర దినోత్సవం నాడు వీటిని విక్రయించరాదని అధికారులు ఆదేశించినా వ్యాపారులు పట్టించుకోలేదు.



ఎలమంచిలి పట్టణంలో ఓ దుకాణం వద్ద విక్రయించడానికి సంచిలో పెట్టిన చికెన్



కృష్ణాదేవిపేటలోని చేపల మార్కెట్‌లో విక్రయాలు జరుగుతున్న దృశ్యం

విశాఖలో మంత్రి నారా లోకేశ్

- టీడీపీ కార్యాలయంలో రాత్రి బస
- సాక్షిపై పరువు నష్టం కేసులో నేడు కోర్టుకు హాజరు



టీడీపీ కార్యాలయం వద్ద మంత్రి లోకేశ్‌కు సమస్యలు వివరిస్తున్న ఉపాధ్యాయులు

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, మానవవనరుల అభివృద్ధిశాఖామంత్రి నారా లోకేశ్ ఆదివారం రాత్రి విశాఖ చేరుకున్నారు. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు రాత్రి చేరుకున్న లోకేశ్‌కు మంత్రి కొండపల్లిశ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, విష్ణుకుమార్‌రాజు, సుందరపు విజయకుమార్, లోకం మాధవి, విశాఖ పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు గండి బాబ్జీ, కార్పొరేషన్ ఛైర్మన్లు పీలా గోవింద్, బత్తుల తాతయ్యబాబుతోపాటు నేతలు బుద్దా నాగజగదీశ్, మహ్మద్ నజీర్, పెల ప్రసాద్, చింతకాయల విజయ్, గంటా రవితేజ, బీజేపీ నగర అధ్యక్షుడు పరశురామరాజు తదితరులున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చిన లోకేశ్‌తో మాట్లాడేందుకు పలువురు ప్రయాణికులు ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా ... మిగతా 6వ పేజీలో

సరుగుడు తోటలపై గొడ్డలి వేటు

అక్రమంగా నరికి తరలించుకుపోతున్న అక్రమార్కులు

- పట్టించుకోని అటవీశాఖాధికారులు

పాయకరావుపేట రూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి):

మండలంలోని సముద్ర తీర ప్రాంతాల్లో వృక్ష సంపదను అక్రమార్కులు అక్రమంగా తరలించుకుపోతున్నారు. అటవీ శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో వెంకటనగరం, రాజానగరం, రత్నయ్యమ్మపేట తీర ప్రాంత రేవుల్లో సుమారు 20 సంవత్సరాలుగా పెంచి పోషించిన సరుగుడు తోటలను అక్రమార్కులు నరికి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఇటు వన సంరక్షణ సభ్యులు, అటు ప్రభుత్వం లక్షలాది రూపాయలు నష్టపోతోంది.

దట్టమైన సరుగుడు తోటలతో కనిపించే సముద్ర తీరం ఇప్పుడు వెలవెలబోతోంది. అక్రమార్కుల గొడ్డలి వేటుకు సరుగుడు తోటలు కనుమరుగై ఖాళీగా ఇసుక దిబ్బలు కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అటవీశాఖాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, కనీసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. వృక్ష సంపద తరలిపోతుండడంతో తీర ప్రాంతానికి సహజ రక్షణ గోడగా నిలుస్తున్న సముద్ర తీర ప్రాంతంలోని మడ అడవులు నశించిపోతున్నాయి. ఈ అడవులు వరదల నుంచి, తుపాను దాడుల నుంచి సముద్ర తీర ప్రాంతం నేల కోతకు గురికాకుండా కాపాడతాయి. అయితే వీటిని వంట చెరుకుగా, వాణిజ్యంగా అమ్మేందుకు ఎవరికి వారు నరికి అక్రమంగా తరలించుకుపోతున్నారు. సుమారు 20 సంవత్సరాల కిందట మండలంలోని వెంకటనగరం, రాజానగరం, పాల్మన్‌పేట తదితర తీరప్రాంత గ్రామాల్లో వన సంరక్షణ సమితి ఆధ్వర్యంలో అటవీ శాఖాధికారులు సరుగుడు మొక్కలను సాగుచేశారు. నాటి సమయంలో మొక్కలను సంరక్షించి పెంచినందుకు వీఎస్ఎస్‌కు సగం ఆదాయం, ప్రభుత్వానికి సగం ఆదాయంగా అధికారులు చెప్పారని వెంకటనగరం వన సంరక్షణ సమితి ఛైర్మన్, సర్పంచ్ వంకా వెంకటరమణ తెలిపారు. ఎనిమిదేళ్లలో తోట కోత ... మిగతా 6వ పేజీలో



సరుగుడు తోటలు అక్రమంగా నరికివేయడంతో తీర ప్రాంతంలో ఖాళీగా కనిపిస్తున్న దృశ్యం



వెంకటనగరం సముద్ర తీరంలోని అటవీ భూముల్లో సరుగుడు చెట్లు నరికివేతకు గురైన దృశ్యం


ఢిల్లీ వేడుకల్లో ఏటికొప్పాక కళాకారుడు రూపొందించిన బొమ్మల శకటం

ఢిల్లీలో ఏటికొప్పాక బొమ్మల శకటం

గ్రామస్థుల సంబరాలు.. హస్త కళాకారుడు సంతోశ్‌కు ప్రశంసలు

ఎలమంచిలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ఏటికొప్పాక హస్త కళాకారుడు రూపొందించిన శకటం ప్రదర్శించడంతో గ్రామస్థులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ కాండ్రకోట చిరంజీవి గ్రామస్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో రాష్ట్రం తరఫున పాల్గొన్న శకటం వీక్షించిన గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి హస్త కళాకారుడు జి.సంతోశ్ మరింత ప్రతిష్ట పెంచారని అభినందించారు.

మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

▸▸ ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్


విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఎలమంచిలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మహనీయుల ఆశయాలను కొనసాగిద్దామని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎలమంచిలి గురవప్ప కల్యాణ మండపంలో లోకల్ ఫండ్ సత్రం నిధులతో 30 మంది విద్యార్థినులకు ఆదివారం సైకిళ్లను పంపిణీ చేశారు. దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. బాటసారులు, పేదలకు సహాయం చేసే లక్ష్యంతో మహనీయులు దానం చేసిన లోకల్ ఫండ్ పత్రాలకు దాతల పేర్లు అందరికీ తెలిసేలా చర్యలు తీసుకుంటామన్నారు. దాతల ఆశయాలకు అనుగుణంగా సత్రాలు పనిచేసేలా ముందుకు సాగుతామని చెప్పారు. అనంతరం ఈవో సాంబశివరావు సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, వైస్ ఎంపీపీ రాజాన శేషు, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, కూటమి నాయకులు బొద్దపు శ్రీను, శ్రీనుమాస్టారు, గుర్రాల శేఖర్, కర్రి ఝాన్సీ, మళ్ల కొండబాబు, ఆడారి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'వైద్య శిబిరాలు వినియోగించుకోండి'

రాంబిల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సూచించారు. కొత్తూరు ఉన్నత పాఠశాలలో రాధాస్వామి సత్సంగ్ సభ దయాల్‌బాగ్ కొత్తూరు బ్రాంచి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రసంగించారు. కొత్తూరు పరిసర ప్రాంతాల రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన నిర్వాహకులు సంతుచేరి, మురళిలను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 350 మంది రోగులకు 18 మంది వైద్య నిపుణులు ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.అప్పలనర్స, రాధాస్వామి సత్సంగ్ సభ నాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా గణతంత్ర వేడుకలు

ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాల్లో రెపరెపలాడిన జాతీయ జెండా

ఎలమంచిలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో ఆదివారం వాడవాడలా గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ఎలమంచిలి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ వరహాలు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కేఎస్.కొండలరావు, ఎంపీపీ బోదెపు గోవింద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ రిజిస్ట్రార్, మునిసిపల్ కార్యాలయాల వద్ద మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు, చైర్‌పర్సన్ రమాకుమారి జెండాను ఎగురవేశారు. స్వచ్ఛత విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన ఎన్టీఆర్ కాలనీకి చెందిన కోసూరి అప్పలాచారి దంపతులను చైర్‌పర్సన్ సన్మానించారు. పోలీసు స్టేషన్లు, ఎల్ఐసీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.


మునగపాక: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీవో ఉషారాణి


ఎలమంచిలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో కొండలరావు

రాంబిల్లిలో...

రాంబిల్లి: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరిపురం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం, కొత్తూరు హైస్కూల్‌లో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జాతీయ జండాను ఎగువేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం అవస్యకతను ఆయన వివరించారు. కార్యక్రమంలో జనసేన రాంబిల్లి, అచ్యుతాపుం మండలాల అధ్యక్షులు బైలపూడి శ్రీరామదాసు, పప్పల నూకన్నదొర పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలంయలో తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.జయమాధవి, పోలీసు స్టేషన్‌లో సీఐ నరసింగరావు, రాంబిల్లి హైస్కూల్‌లో ఎంఈవో సూర్యారావు జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా వందన కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు, వైసీపీ మండల మాజీ కన్వీనర్ జి.శ్రీనుబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు కారే రాముడు, మాజీ అధ్యక్షుడు ఉమ్మిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మునగపాకలో...

మునగపాక: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.


రాంబిల్లి: కొత్తూరులో జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే విజయకుమార్

ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు, సచివాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు జాతీయ గీతాలను ఆలపించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ మళ్ల జయమ్మ, ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఎంఈవో శివనాయుడు, ఏవో ప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో...

అచ్యుతాపురం: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యలయం వద్ద తహసీల్దార్ జనార్దన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ప్రభాకరరావు, పోలీసు స్టేషన్ వద్ద సీఐ నమ్మి గణేశ్, దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల వద్ద మండల వ్యవస్థాపకులు పీఎస్‌టీ పట్నాయక్ పతాకావిష్కరణ చేశారు. అలాగే మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జెండా ఎగుర చేశారు.


అచ్యుతాపురం పోలీసు స్టేషన్ వద్ద పతాకావిష్కరణ చేసిన సీఐ గణేశ్

29 నుంచి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

మునగపాక, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని సర్పంచ్ దిమ్మల అప్పారావు తెలిపారు. ఆదివారం ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29న ఉదయం 10 గంటలకు జరగనున్న పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. 30వ తేదీన పోటీలు ముగింపుతో పాటు బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో నిర్వాహకులు నరాలశెట్టి సూర్యనారాయణ, ఆడారి కాశిబాబు, ఆడారి రాంబాబు, పెంటకోట శ్రీను, ఆడారి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవతామూర్తుల ఊరేగింపు

ఎలమంచిలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం ఆధ్యాత్మిక సమూహంలో భాగంగా దేవతామూర్తులను భక్తికీర్తనలతో ఊరేగించారు. అగ్నిమాపక కాలనీ నుంచి ప్రధాన రోడ్డు మీదుగా బస్టాండ్ వరకూ భక్తి కీర్తనలు ఆలపిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

షేకిళ్లపాలెంలో కోడి పందేలపై పోలీసుల దాడి

ఎలమంచిలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని షేకిళ్లపాలెం సమీపంలో ఆదివారం కోడి పందేలపై దాడి చేసి కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి రెండు కోడిపుంజులను, రూ.250 స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

ఆకట్టుకున్న అన్నదాత నాటిక ప్రదర్శన


అన్నదాత నాటిక ప్రదర్శన దృశ్యం

మునగపాక, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక వినాయక మందిరం వద్ద హైదరాబాద్ కళాంజలి నాటక సంస్థ కళాకారులు ప్రదర్శించిన అన్నదాత నాటిక ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. వల్లూరి శివ ప్రసాద్ రచించిన అన్నదాత నాటికను కొల్లా రాధాకృష్ణ దర్శకత్వంలో ప్రదర్శించారు. ఎనభై శాతంపైగా వ్యవసాయ జీవనాధారంగా జీవనం సాగిస్తున్న మునగపాక ప్రజలు ప్రదర్శనను తిలకించడంలో లీనమయ్యారు. కథాంశంలో పలు ఘట్టాలు సహజత్వంగా ఉండడంతో రైతుల నుంచి మంచి స్పందన కనిపించింది.

ములకలాపల్లిలో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

ఎలమంచిలి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ములకలాపల్లి మైహోమ్ సిమెంటు పరిశ్రమ సమీపంలో ప్రధాన రోడ్డు పక్కన ఆదివారం సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం వేద పండితుల సమక్షంలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే స్వామివారి ఆలయం వద్ద భక్తి భజనలు కీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేత శ్రీధర్‌రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'విష్ణునామస్మరణం.. హిందువుల మనోధైర్యం'

మునగపాక, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విష్ణు నామ స్మరణ చేయడం హిందువులకు మనోధైర్యం కలిగిస్తుందని ప్రముఖ విష్ణుతత్వవేత్త శ్యామ్ మాధవ్‌దాస్ పేర్కొన్నారు. వాడ్రాపల్లి పెదరామాలయంలో ఆదివారం ఆయన ప్రవచనం జరిగింది. సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పెతకంశెట్టి రామజోగినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, భక్తులు పాల్గొన్నారు.

గౌతమ పఠన మందిరం సంబరాలు

మునగపాక, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక గౌతమ పఠన మందిరం స్వర్ణోత్సవ సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పలువురు ఆదర్శ రైతు దంపతులను కమిటీ సత్కరించింది. వ్యాసరచన, వక్తృత్వ, స్కిప్పింగ్, మ్యూజికల్ చైర్స్, ముగ్గులు పోటీల్లో విజేతులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు పి.స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ ఎస్.రాము, సర్పంచ్ డి.అప్పారావు పాల్గొన్నారు.

'పేట'లో బాలకృష్ణ అభిమానుల సంబరాలు


శ్రీలక్ష్మి థియేటర్ ఆవరణలో కేక్ కట్‌చేస్తున్న బాలకృష్ణ అభిమానులు

పాయకరావుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మభూషణ్ ప్రకటించడంపై ఆదివారం పాయకరావుపేటలో ఆయన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీలక్ష్మి థియేటర్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నందమూరి కల్చరల్ యూత్ గౌరవాధ్యక్షుడు చింతకాయల రాంబాబు, టీడీపీ నక్కపల్లి మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు బాణసంచాతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గింజాల లక్ష్మణరావు, గదుల అచ్చిబాబు, లెక్కల గోవిందు, జూరెడ్డి ప్రసాద్, ముంజులూరి దుర్గాప్రసాద్, మేడిశెట్టి దివాణం, పిల్లి తాను తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం


కమిషనర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సీఐ శ్రీనివాస్

పాయకరావుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాయకరావుపేట ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాస్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఆదివారం రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఎక్సైజ్ శాఖ కమిషనరేట్‌లో జరిగిన వేడుకల్లో కమిషనర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

ఘనంగా షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం

ఎస్. రాయవరం, జనవరి 26 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని రేవుపోలవరం లో సముద్రతీరాన ఉన్న షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం ఆదివారం షిర్డీ సాయి సేవా సమితి సభ్యులు ఘనం గా నిర్వహించారు. తెల్లవారు ఐదు నుంచి స్వామి వారికి కాకడ హారతి, సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు చేపట్టారు. తరువాత ఆలయంలో హోమం చేపట్టారు. మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేసారు. సాయంత్రం పుర వీధిల్లో స్వామి వారి చావడి ఉత్సవం (ఊరేగింపు)ను వైభవంగా నిర్వహించారు. భక్తులకు కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెన్సిల్ ముల్లుపై జాతీయ జెండా


0.5 మి.మీ. జాతీయ జెండా చెక్కిన సంజయ్‌దీపక్

పాయకరావుపేట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : పెన్సిల్ ముల్లుతో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్న పాయకరావుపేటకు చెందిన సూక్ష్మ కళాకారుడు, వైజాగ్ బిట్స్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న కుందూరు సంజయ్‌దీపక్ 0.7 పెన్ పెన్సిల్ ముల్లుపై 0.5 మి.మీ. సైజులో జాతీయ జెండాను తయారుచేసి మరోమారు తన కళానైపుణ్యాన్ని చాటారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దీనిని రూపొందించినట్టు ఆయన తెలిపారు.


నక్కపల్లి మండల పరిషత్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు


కోటవురట్లలో ఎంపీడీవో, ఇతర అధికారులు జెండా ఆవిష్కరణ

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

▸▸ ఘనంగా గణతం త్ర వేడుకలు

పాయకరావుపేట, జనవరి 26(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట తహసీల్దారు జి.సత్యనారాయణ, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ ఎ. జయప్రకాశరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేఎస్ గాంధీ, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ వర్మ, డీటీలు రాజేంద్రప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో విశ్రాంత లెక్చరర్ ఎస్.సీతారామమూర్తి, వై.అచ్చుతరావు, షేక్ సలీం, ఇన్‌చార్జి లైబ్రేరియన్ వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో ఎన్‌సీసీ విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్.భానుమూర్తి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ వీవీఎటీ. బంగార్రాజు, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఆర్‌కే రెడ్డితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పట్టణంలోని దళిత బహుజనపార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీబీపీ రాష్ట్ర నాయకులు దాసరి అన్నపూర్ణ, జిల్లా అధ్యక్షుడు దువ్వాడ దావీదు, దాసరి రామచంద్రరావు, జక్కల సూరిబాబు, చిరుకూరి అర్జునరావు, బోడపాటి రమణ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట రూరల్: మండలంలోని పి.ఎల్.పురం, సత్యవరం, శ్రీరాంపురం, పెదరాంభద్రపురం, సీతారాంపురం, గుంటపల్లి, మంగవరం, మాసాహబ్‌పేట, ఎస్. నర్సాపురం తదితర గ్రామాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

కోటవురట్లలో...

కోటవురట్ల: స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కాశీవిశ్వనాథం, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ తిరుమలబాబు జెండా ఆవిష్కరించారు. జడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నతపాఠశాలలో హెచ్‌ఎం పీఎం యేసుదాసు , కేజీబీవీలో ఎస్‌వో సరితదేవి జెండా ఆవిష్కరించారు. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుజాత, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ రమేష్ జెండాను ఎగరవేశారు. వైఎస్ ఎంపీపీ సాగి సీతాబాబు, సర్పంచ్, టీడీపీ మండల అధ్యక్షుడు జానకిశ్రీనివాసరావు ఎంఈవోలు రామారావు, జోషిలు అనిల్‌కుమార్, ఎంపీటీసీ సూర్యారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: నక్కపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నర్సింహమూర్తి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సీతారామరాజు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ పెంకులరాజు, ఎంఈవో నరేశ్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నేతల జయరత్నకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఎస్. రాయవరం: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రమేశ్‌బాబు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ, నక్కపల్లి సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ రామకృష్ణ, ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ విభీషణరావు జాతీయ పతకాలు ఆవిష్కరించారు.


పాయకరావుపేటలో తహసీల్దార్ జెండా ఆవిష్కరణ


శ్రీప్రకాష్ విద్యా సంస్థలో చిన్నారుల మార్చ్‌ఫాస్ట్


రాయవరంలో జాతీయ పతకానికి వందనం చేస్తున్న తహసీల్దార్ రమేష్, తదితర అధికారులు

ఉన్నతంగా రాణించాలి: సీఐ

ఎస్. రాయవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకునేందుకు కృషి చేయాలని నక్కపల్లి సర్కిల్ సీఐ రామకృష్ణ అన్నారు. మండలంలోని అడ్డరోడ్డులో ఉన్న శ్రీ ప్రజ్ఞ జూనియర్, ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాలలో ఆదివారం కళాశాల ఫెయిర్ వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియా, సైబర్ నేరాల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ వేడుకల్లో ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చోడిశెట్టి సత్యనారాయణను సత్కరించారు. విద్యార్థులు పలు నృత్యాలతో అలరించారు. పలు క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ ఆర్ రాము, ప్రముఖ వైద్యులు వీరభద్రరావు, పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఆర్ భద్రరావు, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని గ్రామాలివి..

ఎస్. రాయవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరుప్రోలు సెక్షన్ పి. ధర్మవరం సబ్‌స్టేషన్, పి ధర్మవరం 11 కేవీ ఆర్‌డబ్ల్యూఎస్, ఇండస్ట్రియల్ ఫీడర్ల పరిధిలోని సోముదేవుపల్లి, పెనుగొల్లు, ధర్మవరంల్లో సోమవారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అనకాపల్లి ఏపీఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలికపై యువకుడి అత్యాచారం

- నిందితుడిపై పోక్సో కేసు నమోదు

ఎలమంచిలి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై ఓ యువకుడు అత్యాచారం చేసినట్టు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బాలికపై ఎలమంచిలి ఉలకపేటకు చెందిన ఎం.రూపేష్ అత్యాచారం చేసినట్టు బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అతనిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలు సేకరించిన తరువాత వెల్లడిస్తామని పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ తెలిపారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన


గునిపూడి-గోపాలపట్నం రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

నక్కపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గునిపూడి నుంచి గోపాలపట్నం గ్రామాల మధ్య రహదారి నిర్మాణ పనులకు హోం మంత్రి అనిత సిఫార్సు మేరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్టు టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ చెప్పారు. ఆదివారం గ్రామ సర్పంచ్ , స్థానిక పెద్దలతో కలిసి వెంకటేశ్ ఈ మేరకు శంకుస్థాపన చేశారు. రూ.1.35 లక్షల వ్యయంతో ఈ రహదారి నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేశ్ రాజు, గింజాల లక్ష్మణరావు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర స్థాయి పాడి పశువుల పోటీలు

పాయకరావుపేట రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల పరిధిలో అధిక పాలదిగుబడినిచ్చే పాడి పశువుల మధ్య ఫిబ్రవరి చివరి వారంలో పోటీ నిర్వహించనున్నట్టు పశు సంవర్ధక శాఖ ఏడీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పోటీలను విజయనగరం జిల్లా తోటపాలెంలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పోటీలో గెలుపొందిన పాడి పశువు రైతులకు ప్రథమ బహుమతి రూ. 50 వేలు, ద్వితీయ బహుమతి రూ. 40 వేలు, తృతీయ బహుమతి రూ. 25 వేలు అందజేస్తారన్నారు. పోటీలలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న పాడి రైతులు సమీప పశు వైద్యాధికారులను సంప్రదించాలన్నారు.

లక్ష్మీనారాయణ నగర్‌లో సమస్యలు కోకొల్లలు

అధ్వానంగా మారిన పార్కు

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..

- డ్రైనేజీలు అస్తవ్యస్తం
- ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం
- కోట్నివీధిలో నిరుపయోగంగా మంచినీటి ట్యాంకు
- వృథాగా సామాజిక మరుగుదొడ్లు
- కోట్నివీధిలోని రామాలయం కల్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమం రేపు

(అనకాపల్లి/అనకాపల్లి టౌన్-ఆంధ్రజ్యోతి)

అక్షరమే ఆయుధంగా ప్రభుత్వ వైఫల్యాలు, అధికారులు, ప్రజాప్రతినిధుల అవినీతి, అక్రమాలను వెలికితీసిన 'ఆంధ్రజ్యోతి' ఇప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు వారధిగా నిలిచే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారి సమస్యలను నేరుగా వారికే చెప్పుకునే అవకాశం కల్పిస్తోంది. ఆయా సమస్యలపై వారినుంచి హామీ లభిస్తే వాటిని పరిష్కరించే వరకు 'ఆంధ్రజ్యోతి' అక్షరం ద్వారా ప్రజలకు అండగా నిలవనున్నది. ఈ నెల 28న అనకాపల్లి కోట్నివీధిలోని రామాలయం కల్యాణ మండలంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది.

జిల్లా కేంద్రమైన అనకాపల్లిలోని జీవీఎంసీ పరిధి కోట్నివీధి, లక్ష్మీనారాయణనగర్‌లలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రధానంగా ఈ రెండు వీధులు పట్టణానికి నడిబొడ్డున ఉన్నప్పటికీ అనేక సమస్యలు అక్కడివారిని పట్టిపీడిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వీధుల్లో కనీసం చెత్త కుండీలు సైతం ఏర్పాటు చేయకపోవడంతో వీధుల్లో రోడ్ల పై, ఖాళీ స్థలాల్లో చెత్తా చెదారం దర్శనమిస్తున్నది.

లక్ష్మీనారాయణ నగర్‌లో వృథాగా పార్కు

లక్ష్మీనారాయణనగర్‌లో 2018 లో అప్పటి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హయాంలో ఏర్పాటు చేసిన పార్కు ఇప్పుడు వృథాగా మారింది. ఇందులోని స్కేటింగ్ పార్కుకు వెళ్లే మార్గంలో ముఖద్వారం వద్ద ఇనుపగేటు దెబ్బతింది. దీనికి తోడు స్కేటింగ్ పార్కు, జిమ్ ప్రాంతంలో ప్రయాణికులు సేదదీరడానికి ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచ్‌లు చాలా వరకు దెబ్బతిన్నాయి. చీకటి పడితే ఆకతాయిల సంచారం ఎక్కువగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఆకతాయిలు తాగి పడేసిన మద్యం సీసాలు కాలువలో దర్శనమిస్తున్నాయి. అలాగే చెత్త వేయ డానికి డంపర్‌బిన్లు ఎక్కడా లేకపోవడంతో ఖాళీ ప్రదేశాల్లో చెత్తాచెదారం దర్శనమిస్తోంది. నివాసాల మధ్యలో రహదారుల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్ష్మీనారాయణ నగర్‌లోని ఒకటో వీధిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగు రహదారి పక్కన తిష్ట వేసింది. దీనికి తోడు కాలువ పూడుకుపోయింది. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా జీవీఎంసీ అధికారుల్లో స్పందన కరువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిని ఆనుకొని మహాత్మా గాంధీ పార్కు, స్కేటింగ్ పార్కు ఉన్నాయి. ఒక జిమ్ కూడా ఉంది. పలు కాలువలకు సిమెంట్ లైనింగ్ లేకపోవడంతో డ్రైనేజీలు దుర్భరంగా మారుతున్నాయి. కాలువలు అధ్వానంగా ఉండడంతో దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడి సమస్యలను జీవీఎంసీ అధికారులకు చెప్పుకుందామన్నా అందరూ ఇన్‌చార్జులే ఉండడంతో సమస్యలపై పెద్దగా స్పందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.


కోట్ని వీధిలో నిరుపయోగంగా ఉన్న సామాజిక మరుగుదొడ్లు

కోట్ని వీధిలో సమస్యలు తిష్ట

పట్టణ నడిబొడ్డున ఉన్న కోట్నివీధి రైల్వే స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉంది. ఇక్కడ ప్రధానంగా మురుగు పారే దారిలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోట్ని వీధిలో 1999లో నిర్మించిన తాగునీటి స్టోరేజీ ట్యాంకు మరమ్మతులకు గురైంది. ఐదేళ్లుగా పాడైన మోటారుకు మరమ్మతులు చేయకపోవడంతో రక్షిత మంచినీటి ట్యాంకు వృథాగా దర్శనమిస్తోంది. కుళాయిలు విరిగిపోయి నిరుపయోగంగా మారాయి. కోట్నివీధి మూడో లైన్‌లోని మురుగు కాలువ పూడికతో కుంచించుకుపోయింది. దీంతో వర్షాకాలంలో నీరు ఇళ్ల మధ్యలోకి చేరి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్ని వీధిలోని మూడో లైనులో కాలువలో పూడిక తొలగించి డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. రామాలయం సమీపంలో కల్వర్టు శిథిలావస్థకు చేరింది. కొద్దిపాటి మరమ్మతులు చేపడితే వాహనదారులకు ఇబ్బందులు ఉండవని ఎన్నిసార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదు. ఇదే వీధిలోని సామాజిక మరుగుదొడ్లకు మరమ్మతులు చేయకపోవడంతో అధ్వానంగా మారాయి.


కోట్నివీధిలో వృథాగా ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు

దోమల బెడద ఎక్కువగా ఉంది



దోమల బెడద అధికంగా ఉంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా స్వైర విహారం చేస్తున్నాయి. అవి కుడితే ఎక్కడ అనారోగ్యాల బారిన పడతామోనని భయంగా ఉంది. గతంలో కాలువల్లో స్ప్రేయింగ్ చేసేవారు. ఇటీవల కాలం నుంచి ఆ పని చేపట్టకపోవడంతో దోమల బెడదతో అవస్థలు పడుతున్నాం.

- జయరావ్, లక్ష్మీనారాయణనగర్ నివాసి

వీధి దీపాలు లేక ఇబ్బందులు



లక్ష్మీనారాయణనగర్ స్కేటింగ్ పార్కు రోడ్డులో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళ రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు పలు సందర్భాల్లో ఇక్కడి సమస్యను విన్నవించినా స్పందించలేదు.

- కేవీ పరమేశ్వరరావు, లక్ష్మీనారాయణనగర్ నివాసి

తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలి



కోట్ని వీధిలో తాగునీరు అందించేందుకు నిర్మించిన రక్షిత మంచినీటి ట్యాంకు ప్రస్తుతం నిరుపయోగంగా ఉంది. మోటారు మరమ్మతులకు గురికావడంతో నీరు రావడం లేదు. మోటారుకు మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా జరిగేలా చూడాలి.

- కె.రాంబాబు, రిటైర్డ్ టీచర్, కోట్ని వీధి, అనకాపల్లి

డ్రైనేజీలు పూడుకుపోయాయి



కోట్నివీధిలో డ్రైనేజీలు పూడుకుపోయాయి. నిర్వహణ లేక కాలువలు కుంచించుకుపోయాయి. వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి చేరుతుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి కోట్నివీధిలో మురుగు పారే దారి చూపాలి.

- కోట్ని రామకృష్ణ, కోట్నివీధి, అనకాపల్లి



లక్ష్మీనారాయణ నగర్ మొదటి వీధిలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు


లక్ష్మీనారాయణ నగర్ స్కేటింగ్ పార్కులో దెబ్బతిన్న సిమెంట్ బెంచీలు


అనకాపల్లి కోర్టు సముదాయాల్లో జెండాకు న్యాయమూర్తులు వందనం


సీఐఎస్ఎఫ్ నుంచి వందనం స్వీకరిస్తున్న సింహాద్రి సీజీఎం


గణతంత్ర వేడుకల్లో ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ జవాన్ల విన్యాసాలు


సబ్బవరం లా వర్సిటీలో ప్రసంగిస్తున్న వైస్ చాన్స్‌లర్


అనకాపల్లి ఆర్ఏఆర్ఎస్‌లో మాట్లాడుతున్న ఏడీఆర్

వాడవాడలా ఘనతంత్ర వేడుక

- ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాలయాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం


కలెక్టరేట్‌లో పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ జాహ్నవి

అనకాపల్లి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అనకాపల్లి పట్టణంలోని న్యాయస్థానాల సముదాయంలో జిల్లా న్యాయమూర్తి ఎన్.శ్రీవిద్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని రాజ్యాంగం అమలులోకి వచ్చి, దేశకీర్తిని మలుపు తిప్పిన రోజుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు నాగేశ్వరరావు, ధర్మారావు, రమేష్, విజయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంజేవీఎన్ కుమార్, దుర్గారావు, న్యాయవాదులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఏవో సుధాకర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, జీవీఎంసీ కార్యాలయంలో అధికారులు ఈ వేడుకలను జరిపారు. రైల్వేస్టేషన్‌లో ఎస్ఎం సచ్చినివాస్, ఆర్టీసీ డిపోలో ఎఫ్ఎం పి.పరమేశ్వరరావు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలల్లో మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శంకరరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

కొత్తూరు : అనకాపల్లి రింగురోడ్డులోని జనసేన కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ తహసీల్దార్ పి.కనకారావు, ఏఎంఏఎల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శరగడం నూకరాజు ముఖ్య అతిథులుగా జెండాను ఎగురవేశారు. కూటమి నాయకులు బొడ్డేడ రాము, పావాడ కామరాజు, సత్యనారాయణ, సకలా గోవింద, న్యాయవాది కోరిబిల్లి రోజా తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మపాల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లిలోని ఆర్ఏఆర్ఎస్‌లో ఏడీఆర్ డాక్టర్ సీహెచ్.ముకుందరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. అలాగే, మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మపాల పీహెచ్‌సీలో వైద్యాధికారిణి డాక్టర్ వాణిజగదీశ్వరి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఆయా సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కశింకోట పోలీసు స్టేషన్‌లో సీఐ అల్లు స్వామినాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. తాళ్లపాలెం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో కార్యదర్శి సత్యారావు, కూటమి నాయకులు, సోమవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు తదితరులు, సెయింట్ జాన్స్ స్కూల్ ప్రాంగణంలో స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబుల్‌కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ, పరవాడపాలెం ఎంపీయూపీ స్కూల్‌లో జిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, సర్పంచ్ బలిజ మంగ, కశింకోట డీపీఎన్ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆర్.వి.అప్పారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఆయా కార్యాలయాలు, విద్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పరవాడ : మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరవాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎస్‌డీ శ్యామ్‌సుందర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎస్‌వీ అంబేడ్కర్, సబ్ డివిజన్ కార్యాలయం వద్ద డీఎస్పీ వి.విష్ణుస్వరూప్, పరవాడ బాలుర వసతి గృహం వద్ద మేట్రిన్ రజిని, బాలికల వసతి గృహంలో మేట్రిన్ సుజాత జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే, పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జీవీ నారాయణరావు, ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో హెచ్ఎం బి.అప్పలనాయుడు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవో ఎం.దివాకర్‌రావు, సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐలు, ఆయా కార్యాలయాలు, విద్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

లంకెలపాలెం : జీవీఎంసీ 79, 85 వార్డుల పరిధి లంకెలపాలెం పరిసర ప్రాంత కాలనీల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ ఎం.అప్పారావు, మంత్రిపాలెంలోని నిస్ట్ కళాశాలలో సంస్థ చైర్‌పర్సన్ వీర్రాజమ్మ జెండాను ఎగురవేశారు.

సబ్బవరం : గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి.పద్మజ, పోలీసు స్టేషన్‌లో సీఐ పిన్నింటి రమణ, మేజర్ పంచాయతీ సబ్బవరంలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఫైర్ స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్ బి.సత్యరాజు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీధర్ మొగలిపురంలో సర్పంచ్ గండి అరుణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఎస్ఐ దివ్య, ఆర్ఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాల్లో..

అనకాపల్లి కలెక్టరేట్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ జాహ్నవి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో బీవీ రాణి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్పీ తుహిన్‌సిన్హా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పోలీస్ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, ఎస్‌బీ డీఎస్పీ అప్పారావు, పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సింహాద్రి ఎన్టీపీసీలో...

పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన సాధన క్రీడా ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సింహాద్రి ఎన్టీపీసీ సీజీఎం సమీర్‌శర్మ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. వేడుకల్లో భాగంగా సీఐఎస్ఎఫ్ జవాన్లు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అలాగే బాలభారతి పాఠశాల విద్యార్థుల నృత్య రూపకాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సింహాద్రి సంస్థకు చెందిన వివిధ విభాగాల జీఎంలు, ఏజీఎంలు, ఉద్యోగులు, దీపికా లేడిస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయ విశ్వవిద్యాలయంలో...

ప్రతి పౌరుడు హక్కులతో పాటు విధులను నిర్వర్తించాలని సబ్బవరం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు అన్నారు. వర్సిటీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల, దేశం పట్ల బాధ్యతతో వ్యవహరించినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విశ్వచంద్ర మాదాసు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన గవరపాలెం గౌరమ్మ ఉత్సవం

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు


పూజలందుకున్న ఆది దంపతులు



'అనకాపల్లి' టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిత్రం బృందం

అనకాపల్లి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అర్ధరాత్రి దాటాక అత్యంత ఘనంగా ముగిసింది. అమ్మవారిని అనకాపల్లితో పాటు వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. రాత్రికి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు అతి భారీగా తరలి రావడంతో అనకాపల్లిలో కోలాహల వాతావరణం నెలకొంది. నేల వేషాలతో పాటు సీతారామయ్య బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాణసంచా కాల్పులను తొలుత జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ ప్రారంభించారు. ఇందులో భాగంగా పరమేశ్వరీపార్కు జంక్షన్‌లో ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాథరావు సమర్పణలో వస్తున్న 'అనకాపల్లి చిత్రం' ప్రీ ఈవెంట్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ హాజరయ్యారు. భవ్యశ్రీ మూవీ మేకర్స్ సమర్పణలో కాండ్రేగుల నాయుడు నిర్మాతగా, హీరోగా విక్రమ్, హీరోయిన్లుగా సంధ్య, నందినిరాయ్‌లు నటించారని నక్కిన త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్‌అప్పారావునాయుడు, కొణతాల మురళీ, పీవీ రమణ, నక్కిన సురేష్, శీలా జగన్నాథరావు, సినీనటుడు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. డీఎస్పీ శ్రావణి, సీఐ టీవీ విజయ్ కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు.

పల్లెల్లో తీర్థాల కోలాహలం


అమృతపురం ఆలయంలో దుర్గాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

సబ్బవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అమృతపురంలో దుర్గాలమ్మ తీర్థాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి ఆదిమాతను దర్శించుకున్నారు. సాయంత్రం ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నారపాడు శివారు ద్వారకానగర్‌లో సీతారాముల తీర్థం జరిగింది. పరిసర గ్రామాల ప్రజలు స్వామివారికి పూజలు నిర్వహించారు.

కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై రైతు సంఘాలు నిరసన

అనకాపల్లి టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను హరించడంతో పాటు లౌకికతత్వానికి తూట్లు పొడుస్తోందని రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. గణతంత్ర దినోత్సవం స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకు ప్రజలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడి సీఐటీయూ కార్యాలయం నుంచి ఆదివారం రైతు సంఘాల నాయకులు ప్రదర్శనగా నెహ్రూచౌక్‌కు చేరుకుని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రజల కర్తవ్యమని పేర్కొన్నారు. దేశంలో రైతాంగం 65 శాతం ఉన్నా వారి పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం విచారకరమని వాపోయారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని తీసుకురావడం వంటి చర్యలకు మోదీ ప్రభుత్వం పాల్పడిందని మండిపడ్డారు. అదే సమయంలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. సంయుక్త కిసాన్‌మోర్చ జిల్లా కన్వీనర్ కర్రి అప్పారావు అధ్యక్షతన జరిగిన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, రైతు నాయకులు గాడి బాలు, రెడ్డిపల్లి అప్పలరాజు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మోహనరావు, గనిశెట్టి సత్యనారాయణ, వీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ చేస్తున్న జేసీ అభిషేక్ గౌడ్



రెడ్‌క్రాస్ సొసైటీ ఆవరణలో జీసీసీ చైర్మన్ శ్రావణ్‌కుమార్, తదితరులు

దేశాభివృద్ధిలో భాగం కావాలి

- జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్
- వాడవాడలా ఘనంగా గణతంత్ర వేడుకలు



అనంతగిరి బాలికల-2 పాఠశాలలో విద్యార్థినుల విన్యాసాలు



ఐటీడీఏ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేస్తున్న పీవో అభిషేక్

పాడేరురూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):దేశాభివృద్ధి, సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జేసీ డాక్టర్. ఎంజే అభిషేక్ గౌడ, ఇతర అధికారులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ కార్యాలయంలో జేసీ డాక్టర్. ఎంజే అభిషేక్ గౌడ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్‌లు పంపిణీ చేశారు. తొలుత అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐటీడీఏ కార్యాలయంలో పీవో వి.అభిషేక్ పతాకావిష్కరణ చేపట్టారు. అల్లూరి సీతారామారాజు, గాం మల్లుదొర విగ్రహాలకు నివాళులు అర్పించారు. అనంతరం ఐటీడీఏలోని వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న అధికారులు, సిబ్బందికి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవోలు వీఎస్ ప్రభాకరరావు, ఎం.వెంకటేశ్వరరావు, ఏవో ఎం.హేమలత, డీఆర్‌డీఏ పీడీ వి.మురళీ, టీడబ్ల్యూ డీడీ ఎల్.రజని, ఏపీవో పండు రాములు, డీఎంహెచ్‌వో షేక్.జమీల్ బాషా, టీడబ్ల్యూ ఈఈ జి.డేవిడ్‌రాజు, ఏఈలు దుర్గాప్రసాద్, అభిషేక్, కాఫీ ఏడీ అప్పలనాయుడు, ఏటీడబ్ల్యూవోలు, ఐటీడీఏ, వెలుగు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయం వద్ద ఎస్పీ అమిత్ బర్దార్ పతాకావిష్కరన చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పోలీసు శాఖాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో మాజీ మంత్రి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పతాకావిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీశంకరరావు, కోశాధికారి సూర్యారావు, ప్యాట్రన్ మెంబర్ బొర్రా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. పాడేరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి కొట్టగుళ్లి ఉషారాణి అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాలక వర్గ సభ్యులతో కలిసి ఆమె పతాకావిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బూరెడ్డి రామునాయుడు, పెసా కమిటీ ప్రతినిధులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజు పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ ఎస్.రత్నకుమారి, మాజీ ఎంపీపీ రమణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు, ఎంఈవో ఎస్. విశ్వప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సరగడం శ్రీనివాసరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము చిట్టిబ్బాయి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వంజంగి త్రినాథరావు, జీసీసీ డీఎం కార్యాలయం వద్ద డీఎం సింహాచలం జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.టి.హేమలత దేవి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఆర్‌పీఎఫ్ 234 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వినీతా డెంక్లే, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ డాక్టర్ అళ్ల అప్పలస్వామి, ఉద్యాన పరిశోధన స్థానంలో అధిపతి, శాస్త్రవేత్త చెట్టి బిందు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బి. రవికుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. జీసీసీ కార్యాలయంలో డీఎం పి. దేవరాజు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో జీవీ రమణ, ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ జి. ప్రభావతి, పశుసంవర్థకశాఖ ఆస్పత్రిలో ఏడీ డాక్టర్ చంద్రశేఖర్, బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జేపీ కొండలరావు, సాగిన రామరాజుపడాల్, పండన్న, చింతపల్లి మేజర్ పంచాయతీలో కార్యదర్శి శ్రీధర్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వక్తలు గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనుషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, వైస్ ఎంపీపీ శారధ, ఎంఈవో పనసల ప్రసాద్, సీఐ వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వర్లు, శాస్త్రవేత్తలు డాక్టర్ బాలహూస్సేన్‌రెడ్డి, డాక్టర్ బయ్యపురెడ్డి, జోగారావు, సందీప్ నాయక్ పాల్గొన్నారు.

కొయ్యూరులో..

కొయ్యూరు: మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు లో మువ్వన్నల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్‌కేవీ ప్రసాద్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు ఎస్ఎల్‌వీ ప్రసాద్, జీసీసీ బ్రాంచి కార్యాలయంలో బీఎం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు, సచివాలయాలలో కార్యదర్శులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ బడుగు రమేశ్‌బాబు, ఎంఈవో రాంబాబు, వైస్ ఎంపీపీ అంబటినూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థినుల విన్యాసాలు

అనంతగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఏవీవీ.కుమార్, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వీ మాణిక్యం, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరవేశారు. బాలికల -1 పాఠశాలలోని హెచ్‌ఎం విమలకుమారి, బాలికల-2 వద్ద హెచ్‌ఎం మంగమ్మ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా విద్యార్థినులు పలు విన్యాసాలు చేసి ఆకట్టుకున్నారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు పాల్గొని గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యం వివరించారు.

డుంబ్రిగుడ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మూజీబ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్ జాతీయ పతాకం ఎగురవేశారు. కించుమండ సచివాలయంలో, కోర్రా ఎంపీయూపీ పాఠశాల, కేజీబీవీ, బాలికల ఆశ్రమ పాఠశాల, కించుమండ పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

సీలేరులో...

సీలేరు: జీకేవీధి మండలం సీలేరులోని ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ కార్యాలయంలో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి పతాకావిష్కరణ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు కొర్రా కమల అనే గిరిజన మహిళతో జెండా ఎగురవేయించారు. అలాగే జూనియర్ కాలేజీలో ప్రిన్స్‌పాల్ శంకరరావు, గురుకుల పాఠశాలలో బుచ్చిబాబు, డీఏవీ పాఠశాలలో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి బాలికల ఆశ్రమ పాఠశాలలో నాగ శకుంతల, జడ్పీ ఉన్నత పాఠశాలలో కాశేశ్వరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

అలరించిన రోబో

డీఏవీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తొమ్మిదో తరగతి చదువుతున్న జీ సాయిరమాకాంత్, నవీన్‌కుమార్ పాత్రో తయారు చేసిన రో బోను ప్రదర్శించారు. ఈ విద్యార్థులను జెన్‌కో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈలు శ్రీనివాసరెడ్డి, రాజేంద్రప్రసాద్, అకౌంట్స్ ఆఫీసర్ ఈవీవీ సత్యనారాయణ, ఏఈఈ సురేశ్ అభినందించారు.

హుకుంపేట; రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్, ప్రకాష్, ఆర్‌టీవో కార్యాయంలో లీలాప్రసాద్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురేశ్ జెండా ఆవిష్కరించారు. విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ చెల్లయ్య ఈశ్వరరావు, జొడ్డపుట్టు పాఠశాలలో హెచ్‌ఎం పద్మ ,పెదగరువులో హెచ్‌ఎం ఎం. కొండమ్మ, హుకుంపేట పాఠశాలలో ఉపాధ్యాయులు, సువర్ణరాజు, లక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఉప్పపాఠశాలలో హెచ్. శ్రీనివాసరావు, మాజీవలస హెచ్‌ఎం టి. నాగేశ్వరరావు, హుకుంపేట గర్ల్స్ పాఠశాలలో హెచ్‌ఎం మీనాకుమారి పతాక ఆవిష్కరణ చేశారు.

పెదబయలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ రంగారావు, ఎంఈవో కృష్ణమూర్తి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ నర్సమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీసాయిహర్ష, సీఆర్‌పీఎఫ్ బేస్ క్యాంప్, పోలీస్‌స్టేషన్, సీఆర్‌పీపీఎఫ్ డీఎస్‌పీలు జాతీయ జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం విశిష్టతను వివరించారు. విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సీతమ్మ, ఎంఈవో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సీలేరు: విద్యార్థులు రూపొందించిన రోబోను పరిశీలిస్తున్న అతిథులు



చింతపల్లిలో ఎంపీడీవో పతాకావిష్కరణ..



కొయ్యూరులో ...



ముంచంగిపుట్టు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో...

మాంసం, మద్యం విక్రయాలు



కించుమండలో వి క్రయిస్తున్న చేపలు

డుంబ్రిగుడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అరకు, కించుమండలలో గణతంత్ర దినోత్సవ రోజున కూడా మాంసం, మద్యం, విక్రయాలు సాగాయి. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఈ దుకాణాలు తెరచి అమ్మకాలు సాగించారు. మద్యం బెల్టు షాపుల్లో మద్యం విక్రయించడంపై అసహనం వ్యక్తంచేశారు. అలాగే, నిబంధనలకు విరుద్ధంగా మాంసం దుకాణాలు తెరిచిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం



ఆల్ ఇండియా తౌహిద్ జమాత్ నిర్వహించిన శిబిరంలో పాల్గొన్న దాతలతో కలెక్టర్ దినేశ్‌కుమార్, తదితరులు

పాడేరురూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా తౌహిద్ జమాత్ ప్రతినిధులు ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా ముగిసింది. జమాత్ అధ్యక్షుడు అనీఫ్, కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత పరిధిలో రక్తం కొరతను గుర్తించి ఏటా ముస్లిం సోదరులు రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అలాగే, ఈ రక్తదాన శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ ఏఎస్.దినేశ్ కుమార్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం నిర్వహించిన ఆల్ ఇండియా తౌహీద్ జమాత్ సొసైటీకి చెందిన ముస్లిం సోదరులు అబ్దుల్ బషీద్, సర్దార్‌లను ఆయన అభినందించారు. మహిళలు సైతం రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదును మరింత పెంచి రెడ్ క్రాస్ సొసైటీ బలోపేతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు గంగరాజు, గౌరీశంకరరావు, సూర్యారావులకు ప్రశంస పత్రాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో లోహితాస్, ప్రసాద్‌నాయుడు, సంజీవరావు, ఎస్ఎంఐ సుబ్రహ్మణ్యం, ఆర్క్ రవి, గంగాభవాని, ప్యాట్రన్ మెంబర్ బొర్రా నాగరాజు, లైఫ్ మెంబర్లు మణి, గోపాలరావు పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి : ఎస్పీ



పాడేరురూరల్: బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ అమిత్ బర్దార్, పోలీసు సిబ్బంది

పాడేరురూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలను నడిపే వారు విధిగా హెల్మెట్‌ను ధరించాలని ఎస్పీ అమిత్ బర్దార్ సూచించారు. ఆదివారం మధ్యాహ్నం పాడేరు అంబేడ్కర్ కూడలిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ఉపయోగాలు, వాడకపోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వాహనదారుల నాణ్యమైన హెల్మెట్లు ధరించాలన్నారు. వాహనదారుల తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్యూరెన్స్ కలిగి ఉండాలన్నారు. మైనర్‌లకు వాహనాలను ఇవ్వవద్దని హెచ్చరించారు. అనంతరం వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. అంబేడ్కర్ కూడలి నుంచి తలారిసింగి వరకు చేపట్టిన బైక్ ర్యాలీలో ఆయన స్వయంగా పాల్గొని వాహనాన్ని నడిపారు. ఈ కార్యక్రమంలో సీఐ డి.దీనబంధు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లిలో ర్యాలీ..

చింతపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారులు రక్షణ కోసం విధిగా హెల్మెట్ ధరించాలని స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రహదారుల భద్రతపై పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో కొంత కాలంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహన దారులు మృత్యువాత పడుతున్నారన్నారు. తలకు బలమైన గాయమై మరణిస్తున్నారన్నారు. హెల్మెట్ ధరిస్తే కొంత వరకు ప్రాణ రక్షణ ఉంటుందన్నారు. వాహనంలో ముగ్గురు, నలుగురు వ్యక్తులు ప్రయాణించరాదన్నారు. మైనర్లకు వాహనాలు నడిపేందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు వాహనాలు ఇవ్వరాదన్నారు.

కిటకిటలాడిన మోదకొండమ్మ ఆలయం



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ అమిత్ బర్దార్, పోలీసు సిబ్బంది

పాడేరురూరల్, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం పాడేరు మోదకొండమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మన్యంలోని వివిధ గ్రామాల ప్రజలతోపాటు అమ్మవారి మొక్కులు తీర్చుకునేందుకు మైదాన ప్రాంతం నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు తరలివచ్చారు. గణతంత్ర దినోత్సవం కావడంతో జంతుబలి నిషేధం అమలులో ఉన్నందు మొక్కులుతీర్చుకొనేందుకు తీసుకువచ్చిన మేక పోతులను తిరిగి స్వగ్రామాలకు తీసుకువెళ్లారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు కూర్చునేందుకు కురస నాగభూషణం, రాజేశ్వరి దంపతులు సమకూర్చిన సిమెంట్ బెంచీలను ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రామకృష్ణ, వెంకటరమణ, రాము, రాధాకృష్ణన్ నాయుడు, రమణమ్మ, రాము, చంద్రమోహన్, గోపాల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆ పాఠశాలకు నేటికీ సంక్రాంతి సెలవులే..

- హాజరుకాని ఉపాధ్యాయులు.. విద్యా కమిటీ చైర్మన్ రాము ఆగ్రహం



పాఠశాల వెలుపల నిరీక్షిస్తున్న చిన్నారులు

సీలేరు, జనవరి 26 , (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం దుప్పులవాడ పంచాయతీలో మారుమూల గ్రామమైన రాళ్ళగెడ్డ ఎంపీపీ పాఠశాలకు ఉపాధ్యాదాయులు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని విద్యా కమిటీ చైర్మన్ శుక్ర రాము, వైస్ చైర్మన్ సీహెచ్ సత్యనారాయణ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 40 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్టు చెప్పారు. అయితే, పాఠశాలలో కనకరాజు, అతని భార్య సంతోష్‌కుమారి ఉపాధ్యాయులుగా విధులు చేపడుతున్నట్టు తెలిపారు. వీరు తరచూ ట్రైనింగ్ పేరుతో విధులకు గైర్హాజరవుతున్నట్టు ఆరోపించారు. విద్యార్థులకు పాఠశాల బోధించాల్సిన ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతుండడంతో పిల్లలు విద్యకు దూరమైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి సెలవులు అనంతరం వీరు ఇప్పటి వరకు విధులకు హాజరు కాలేదని తెలిపారు. మారుమూల గ్రామాల్లో ఉపాధ్యాయులపై ఎంఈఓ పర్యవేక్షణ కొరవడడంతోనే ఈ పరిస్థితి నెలకొంటోందని అన్నారు. ఇకనైనా విధులకు హాజరు కాని ఉపాధ్యాయులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విద్యాకమిటీ ప్రతినిధులతోపాటు గ్రామస్థులు దొరగురు, మక్కలి రాజేశ్ తదితరులు డిమాండ్ చేశారు.

'జనసేన బలోపేతానికి కృషి'

డుంబ్రిగుడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జనసేన పార్టీ మరింత బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిదరి ధనేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలోఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేసంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక ఎన్నికల దృష్టిని పెట్టుకుని జన సైనికులు పనిచేయాలన్నారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యదర్శి బిసాయి మల్లికార్జునరావు మాట్లాడుతూ, పార్టీ కోసం పనిచేసిన నాయకులను అన్నివిధాలుగా అధిష్టానం గుర్తిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వార్డు సభ్యురాలు రాజీనామా



ఎంపీడీవో రాజీనామా అందజేస్తున్న వార్డు సభ్యురాలు ఝాన్సీరాణి

చింతపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): స్థానిక మేజర్ పంచాయతీ నాలుగో వార్డు సభ్యురాలు రీమల ఝాన్సీరాణి (టీడీపీ) వ్యక్తిగత కారాణాల వల్ల పదవి రాజీనామాచేశారు. ఆదివారం రాజీనామాపత్రాన్ని ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలో ఓటర్లు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. అయితే వ్యక్తిగత కారణాల వల్ల పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనందరావు పాల్గొన్నారు.

నేటి నుంచి గంగమ్మతల్లి ఉత్సవాలు



బుడియా వేషధారణలో గంగమ్మతల్లి భక్తులు

ముంచంగిపుట్టు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల పరిధి దారెల పంచాయతీ పేటమాలిపుట్టు గ్రామంలో సోమవారం నుంచి గంగమ్మతల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. సోమరారం రోజు రాత్రి జాతర ఉంటుందని, రెండవ రోజు మంగళవారం గంగమ్మతల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడతామన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బుడియా వేషధారణ ధరించిన భక్తులు పండగపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపడుతున్నారు.

అరకు చలి ఉత్సవాలకు ఏర్పాట్లు



డిగ్రీ కళాశాల మైదానంలో వేదిక పనులు

అరకులోయ, జనవరి26 (ఆంధ్రజ్యోతి): అరకులో ఈ నెల 31 నుంచి మూడురోజులు పాటు నిర్వహించనున్న అరకుచలి ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక డిగ్రీ కళాశాల మైదానాన్ని ఎక్సకేవేటర్ల సాయంతో చదును చేస్తున్నారు. ప్రధాన వేదిక, పలు రాష్ట్రాలకు చెందిన స్టాల్స్ ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్ డంప్‌చేస్తున్నారు.

పట్టణానికి సమీపంలో ఉత్సవాలు జరపాలి

అరకు ఉత్సవాలు అరకులోయ పట్టణానికి రెండుకిలోమీటర్ల దూరాన నిర్వహిస్తుండటంపై పట్టణవాసులు అసంతృప్తి వ్యక్తంచేశారు. పట్టణ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ గ్రౌండ్ అందరికీ అందుబాటులో ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. గతంలో అరకు ఉత్సవ్ ఎన్టీఆర్ గ్రౌండ్‌లోనే నిర్వహించినట్టు గుర్తు చేస్తున్నారు. ఈ విషయంలో కలెక్టర్ పునరాలోచించి వేదిక మార్పు చేయాలని కోరుతున్నారు.

అరకు ఉత్సవాలు కాదు.. చలికి రగ్గులు అందించాలి

- ఆదివాసీ గిరిజన సంఘం నేత కిల్లో సురేంద్ర



మాట్లాడుతున్న గిరిజన సంఘం నేత సురేంద్ర

అరకులోయ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహిస్తున్న అరకుచలి ఉత్సవాల వల్ల ఒరిగేదేమీ ఉండదని ఆదివాసీగిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర స్పష్టం అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. చలి ఉత్సవాల పేరిట రూ. కోట్లు ఖర్చు పెట్టడం కంటే.. చలికి అల్లాడిపోతున్న 120 గిరిజన సంక్షేమ హాస్టళ్లలోని 50 వేల మంది విద్యార్థులకు రగ్గులు, బ్లాంకెట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు చలి ఉత్సవాలు కాదని, తమ సాంస్కృతికి నిదర్శమైన థింసా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. పర్యాటక సంస్థల నుంచి వస్తున్న ఆదాయంలో 25 శాతం నిధులను గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలన్నారు.పర్యాటక ప్రాంతాల్లో ఐటీడీఏ, టూరిజం సంస్థలకు చెందిన కాటేజీలు,పర్యాటక ప్రాంతాల నుంచి వస్తున్న ఆదాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంస్కృతిని పరిరక్షిస్తూనే ఆదివాసీలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే, గిరిజన ప్రాంతంలో 1/70 చట్టానికి వ్యతిరేకంగా కోట్లాది రూపాయలతు వ్యయంతో బినామీలు చేపడుతున్న విచ్చలవిడి రిసార్టులు, లాడ్జీలను నిరోధించాలని కోరారు. అధికారులు ఆదివాసీలకు చట్టాలు,హక్కులు పక్కాగా అమలు చేయాలన్నారు. పర్యాటక సంస్థలో శతశాతం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బుజ్జిబాబు, బొజ్జయ్య, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.


మాడుగుల మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


గొలుగొండ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు


నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న పరిపాలనాధికారి పార్థసారథి

మురిసిన మువ్వన్నెల జెండా

వాడవాడలా ఘనంగా గణతంత్ర వేడుకలు

ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ

గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల వాడవాడలా వేడుకలు జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో...

నర్సీపట్నం/గొలుగొండ/కృష్ణాదేవిపేట/నాతవరం/మాకవరపాలెం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో వీవీ రమణ జాతీయ జెండాను ఎగరవేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సురేంద్ర పతాకావిష్కరణ చేశారు. చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో శామ్యూల్ జెండా ఎగరవేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

గొలుగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మేరీరోజీ, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ రామకృష్ణ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ రామారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, అధికారులు పాల్గొన్నారు. అలాగే కృష్ణాదేవిపేట, ఏఎల్‌పురం, సీహెచ్.నాగాపురం, పాతకృష్ణాదేవిపేట, చోద్యం, లింగంపేట, కొంగసింగి,


కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురంలో పాఠశాలలో జెండా వందనం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

విప్పలపాలెం తదితరగ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు, పోలీస్‌స్టేషన్, అటవీ, పంచాయతీ తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు హరిప్రవీణ్, గాయత్రి, ఏఎస్ఐలు ప్రకాశ్, గురుమూర్తి, వాసు, రామారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రత్తల గంగరాజు, సర్పంచులు లోచల సుజాత, రఘురామ్, ఏ.గోపాలకృష్ణ, సంతోష్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్లు రాజులనాయుడు, అప్పారావు పాల్గొన్నారు. నాతవరం తహసీల్దార్ కార్యాలయంలో వేణుగోపాల్, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సిహెచ్.భీమరాజు మువ్వలనెన్నల జెండా ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారి పి.పార్థసారథి, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ చంద్రమౌళి, చెర్లోపాలెంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర జెండా ఎగురవేశారు అలాగే శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు అల్లూరి సీతారామరాజు, గాంధీ తదితర దేశభక్తుల వేషధారణలో అలరించారు. ఈ వేడుకల్లో ఎంఈవో-2 కామిరెడ్డి వరహాలబాబు, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కె.అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, ఎంపీటీసీ సభ్యులు కరక రేణుక పాల్గొన్నారు. మాకవరపాలెం మండలంలోని తామరం ఇమ్మాన్యుయేలు సంస్థలో జర్మనీ అతిథి డోరీస్ వింకాలర్, సంస్థ అధినేత జీవన్‌రాయ్ జెండా ఎగురవేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంఈవో మూర్తి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.


చోడవరం కోర్టు ప్రాంగణంలో జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి

చోడవరంలో...

చోడవరం: మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో 9వ అదనపు కోర్టు జడ్జి కె.రత్నకుమార్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వి.గౌరీశంకరరావు, జూనియర్ సివిల్ జడ్జి బి.సూర్యకళ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాండ్రేగుల డేవిడ్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అంబటి రామారావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఆంజనేయులు, అటవీ శాఖ కార్యాలయం వద్ద రేంజి అధికారి పి.వి.రవివర్మ జెండా ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఆయా శాఖల అధికారులు, ఎంఈవోలు, హెచ్ఎంలు జెండా వేడుకల్లో పాల్గొన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద నిర్వహించిన వేడుకల్లో ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసినాయుడు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.


దేవరాపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న అధికారులు


చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మాడుగుల నియోజకవర్గంలో...

మాడుగుల: మాడుగుల మండల కేంద్రంలో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కొంకి అప్పారావు జెండా ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. ఎంపీపీ రాజారాం పాల్గొన్నారు.అలాగే తహసీల్దార్ కార్యాలయంలో అక్కడ అధికారులు జెండా ఆవిష్కరించారు. పోలీసు స్టేసన్, అగ్నిమాపక కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, హెచ్ఎంలు జెండా ఎగురవేసి ప్రసంగించారు. చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వి.హేమసుందర్రావు జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కురచా జయమ్మ, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కె.కోటపాడులోని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న అధికారులు, నాయకులు

కె.కోటపాడు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు విద్యా సంస్థలల్లో గణతంత్ర వేడుకలు జరిగాయి. కె.కోటపాడు మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలనాధికారి ఎస్.అప్పలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, ఎంఈవోలు డీవీడీ.ప్రసాద్, సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. కె.కోటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఆర్.ధనుంజయ్, తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ డి.రమేష్‌బాబు, అయ్యన్న కళాశాల, పాఠశాలల్లో కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.కె.ఖాశీం, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో మంగతాయారు, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీలక్ష్మి, కె.కోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి జెండాను ఆవిష్కరించారు.

దేవరాపల్లి మండలంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెదనందిపల్లిలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటాలను పంపిణీ చేశారు. రాజ్యాంగం ద్వారానే పౌరులకు హక్కులు, రక్షణ లభిస్తున్నాయని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు, ఎయిమ్స్ విశాఖ జిల్లా అధ్యక్షుడు నేతల బోగేషు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మత్సరామారావు, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.


నర్సీపట్నంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీవో రమణ



మాకవరపాలెంలోని ఓ విద్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బోధకులు

రోటరీ క్లబ్ రక్తదాన శిబిరానికి మంచి స్పందన

నర్సీపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. వాసవీ కల్యాణ మండపంలో ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచారు. అనంతరం జరిగిన రక్తదాన శిబిరంలో 92 మంది రక్తదానం చేశారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు పద్మనాభుని కొండల రాయుడు, సెక్రటరీ పెనుగొండ రమేశ్, కోశాధికారి సుతాపల్లి శ్రావణ్ పాల్గొన్నారు.


రక్తదాద వెలగా నారాయణరావుకు సర్టిఫికెట్ ప్రదానం

గణతంత్ర వేడుకల్లో కస్తూర్బా విద్యార్థినుల ప్రదర్శన భేష్

▸▸ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా ప్రశంసలు


విద్యార్థినులను అభినందిస్తున్న జిల్లాకలెక్టర్ విజయ్‌కృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా

దేవరాపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో బేతపూడి కస్తూర్బాగాంధీ విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన అదరహో అనిపించింది. దీంతో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థినులకు ప్రశంసాపత్రం అందజేశారు. కాగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సువర్ణరాజు జెండా వందనం చేశారు. ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, ఏవో లక్ష్మీనారాయణ, ఏపీవో సూర్యకళ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీదేవీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మల్లేశ్వరరావు, ఆస్పత్రిలో మేఘన పతాకావిష్కరణ చేశారు.

రంగోత్సవ పోటీల్లో గురుకుల విద్యార్థులకు పతకాల పంట

దేవరాపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెనుగుపూడి అంబేడ్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన రంగోత్సవ పోటీల్లో పతకాల పంట పండించారు. ముంబైలో జరిగిన ఈ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు కె.సుధీర్, బి.సంజయ్, ఎం.జయశంకర్, ఎల్.అక్షర్, వి.అఖిల్, నవీన్‌కుమార్, పి.చిన్నారావు (ఏడో తరగతి), పి.జశ్వంత్ (ఐదవతరగతి) బంగారు పతకాలు సాధించారు. అలాగే కె.మధన్, వై.నరేంద్ర (ఎనిమిదో తరగతి), జి.జశ్వంత్, ఎం.రాజేశ్, ఎం.తేజ (ఏడో తరగతి) సిల్వర్ మెడల్, కె.హేమంత్ (ఎనిమిదో తరగతి), వి.వరుణ్ (ఆరో తరగతి) బ్రాండ్ మెడల్స్ సాధించారని ప్రిన్సిపాల్ రఘు తెలిపారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థులను ఆయన అభినందించారు. అలాగే జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు జి.తరుణేశ్వరరావు, ఆర్.అర్జునరావు, ప్రభావతమ్మ ఈ సందర్భంగా వారిని అభినందించారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నరసింహమూర్తి, ఉల్లిశ్రీను తదితరులు పాల్గొన్నారు.


పతకాలు, ప్రశంసాపత్రాలతో గురుకుల విద్యార్థులు

పేద కుటుంబాలను ఆదుకుంటాం

చీడికాడ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని పీపుల్స్ ఆఫ్ చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ దగ్గుబాటి ఉషారాణి చెప్పారు. ట్రస్టు చైర్మన్ పురుషోత్తం ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన దుప్పట్లను ఆదివారం జేబీ.పురం గ్రామ సచివాలయం వద్ద మాజీ సర్పంచ్ గొల్లవిల్లి రాజబాబుతో కలిసి 100 మంది పేదలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఏడాది పేదలకు ఇలాగే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యుడు ధర్మిశెట్టి కొండబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాలికపై యువకుడి అత్యాచారం

▸▸ నిందితుడిపై పోక్సో కేసు నమోదు

ఎలమంచిలి, జనవరి 26(ఆంధ్రజ్యోతి): ఎలమంచిలి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై ఓ యువకుడు అత్యాచారం చేసినట్టు అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బాలికపై ఎలమంచిలి ఉలకోపేటకు చెందిన ఎం.రూపేష్ అత్యాచారం చేసినట్టు బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అతనిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలు సేకరించిన తరువాత వెల్లడిస్తామని పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ తెలిపారు.

తామరం పీఏసీఎస్‌లో చోరీ


పీఏసీఎస్‌లో దొంగతనం చేస్తున్నట్టు సీసీ పుటేజీలో రికార్డయిన దృశ్యం

మాకవరపాలెం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తామరంలో పీఏసీఎస్‌లో చోరీ జరిగింది. సిబ్బంది అందించిన వివరాల ప్రకారం... ఆదివారం ఉదయం జెండా అవిష్కరణ చేసేందుకు సిబ్బంది పీఏసీఎస్‌కు వచ్చేసరికి తలుపులు పగులగొట్టి ఉన్నాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ దామోదర్‌నాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం సీసీ పుటేజీలు పరిశీలించగా శనివారం రాత్రి 10.30 గంటల సమయంలో ముసుగు ధరించిన ఓ ఆగంతుకుడు బ్యాంకులో చోరీ చేస్తున్నట్టు కనిపించింది. ఈ చోరీ ఘటనపై క్లూస్ టీమ్‌తో విచారణ చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

టీడీపీ నేత సీతారామ్మూర్తికి విజయ్ పరామర్శ

నాతవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్న అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ రైతు కమిటీ ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారామ్మూర్తిని ఆదివారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్, నర్సీపట్నం మునిసిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ స్థానిక నాయకులతో కలసి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఇటంశెట్టి సీతారామ్మూర్తి త్వరగా కోలుకుని పార్టీ కార్యకలాపాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్, టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సూర్యచంద్ర, మండల నాయకులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడం అభినందనీయం

నాతవరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామికవేత్త వెలగా వెంకట కృష్ణారావు పేదలను ఆదుకోవడం అభినందనీయమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పేర్కొన్నారు. నాతవరంలో పారిశ్రామికవేత్త కృష్ణారావు సమకూర్చిన దుప్పట్లను నిరుపేదలకు, వసతి గృహం విద్యార్థులకు పుస్తకాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ కృష్ణారావు ఆర్థికంగా వెనుకబడినప్పటికీ విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గం జనసేన నాయకులు రాజాన వీరసూర్యచంద్ర, తాండవ చైర్మన్ సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్.వెంకటరమణ, మాజీ ఎంపీపీలు ఎన్.విజయ్ కుమార్, కె.సన్యాసిదేముడు, తెలుగుయువత మండల అధ్యక్షులు శెట్టి లోవ పాల్గొన్నారు.



గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులు అందుకుంటున్న (ఎడమ నుండి కుడికి) జీవీవీఎస్ నారాయణ (డిప్యూటీ సీఐఎస్ఎఫ్ ఫ్యాక్టరీస్) ఆర్‌వీ రమణ (డీడీఆర్ అండ్ ఎఫ్‌వో) కేవీ నాయుడు (ఈఈ పీఆర్) కోలా మనోరమా (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్‌ఏఓబీ) బీవీ రాణి (అడ్మినిస్ట్రేషన్ సెక్షన్), పీవీ రత్నం (ల్యాండ్‌సెక్షన్ సూపరింటెండెంట్), నాయుడు (కో-ఆర్డినేషన్ సెక్షన్, సూపరింటెండెంట్) డి.రాజేశ్వరి (మెజిస్ట్రీయల్ సెక్షన్, సూపరింటెండెంట్), కె.శ్రీధర్‌రావు (అసిస్టెంట్ డైరెక్టర్), ఎం.రాకేష్ (వీఏ అసిస్టెంట్), జి.డైజీ (పీఎం, ఐబీ), ఎం.దేవప్రసాద్ (అడిషినల్ ఎస్పీ), ఎల్.మోహనరావు (అడిషినల్ ఎస్పీ), బి.అప్పారావు (డీఎస్పీ)

ఉత్సాహంగా గణతంత్ర వేడుకలు

▸ **ఉత్తమ అధికారులకు అవార్డులు**

తుమ్మపాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలు శాఖల అధికారులకు కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవిలు అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారి వివరాలు ఇవి.

జిల్లా అధికారులు : డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు (డీసీహెచ్ఎస్), జీవీవీఎస్ నారాయణ (డిప్యూటీ సీఐఎస్ఎఫ్ ఫ్యాక్టరీస్), ఆర్‌వీ రమణ (డీడీఆర్ అండ్ ఎఫ్ఓ), కేవీ నాయుడు (ఈఈ పీఆర్), కోలా మనోరమా (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్ఏఓబీ).

కలెక్టర్ కార్యాలయంలో...: బీవీ రాణి (అడ్మినిస్ట్రేషన్ సెక్షన్), వీవీ రత్నం (ల్యాండ్‌సెక్షన్ సూపరింటెండెంట్), ఎస్ఎస్‌వీఎస్‌ఏ నాయుడు (కో-ఆర్డినేషన్ సెక్షన్, సూపరింటెండెంట్), డి.రాజేశ్వరి (మేజిస్టీయల్ సెక్షన్, సూపరింటెండెంట్), ఓ.సోమేష్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్, జాయింట్ కలెక్టర్ పేషీ), జి.శ్రీనివాసరావు (సీనియర్ అసిస్టెంట్ ల్యాండ్ సెక్షన్), పి.రవికుమార్ (సీనియర్ అసిస్టెంట్, మేజిస్టీయల్ సెక్షన్), పి.వెంకటగిరి (సీనియర్ అసిస్టెంట్, కో-ఆర్డినేషన్ సెక్షన్), డి.సురేష్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్, అడ్మినిస్ట్రేషన్ సెక్షన్), బి.సోమశేఖర్ (టైపిస్ట్, లీగల్ సెల్ సెక్షన్), కె.వెంకట రాజేశ్ (జూనియర్ అసిస్టెంట్, కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్), పి.వెంకటేశ్ (జూనియర్ అసిస్టెంట్, జేసీ), ఎన్.శివాజీ (వీఆర్‌ఏ), కె.గణేశ్ (ఓఎస్), బి.అప్పారావు (ఏఆర్‌పీసీ), ఆర్. వీరబాబు (ఏఆర్‌పీసీ), ఎస్. నాగరాజుదొర (డ్రైవర్)లు అందుకున్నారు.

ఎస్పీ కార్యాలయంలో..:

ఎం.దేవప్రసాద్ (అడిషినల్ ఎస్పీ), ఎల్.మోహనరావు (అడిషినల్ ఎస్పీ), బి.అప్పారావు (డీఎస్పీ), ఎస్.లక్ష్మణమూర్తి (ఇన్‌స్పెక్టర్), ఎస్.కె.గఫూర్ (ఇన్‌స్పెక్టర్), ఎన్.గణేష్ (ఇన్‌స్పెక్టర్), ఎల్.రేవతమ్మ (సీఐ), టీవీ విజయ్‌కుమార్ (ఇన్‌స్పెక్టర్), పి. పైడపునాయుడు (సీఐ), టి.కల్యాణ్ (ఇన్‌స్పెక్టర్), ఎల్. మహ్మద్‌రావు (ఆర్‌ఐ), బి.రామకృష్ణ (ఆర్‌ఐ), పి.రమేశ్ (ఎస్‌ఐ), జి.నారాయణరావు (ఎస్‌ఐ), శ్రీవావాసరావు (ఎస్‌ఐ), ఎస్.రమేశ్(ఎస్‌ఐ), వై.తారకేశ్వరరావు (ఎస్‌ఐ), బి. కృష్ణారావు (ఎస్‌ఐ), కె.సుధాకర్‌రావు (ఎస్‌ఐ), ఎండీ ఆలీషరీఫ్ (ఎస్‌ఐ, ఉమెన్ పీఎస్), టి.డిల్లేశ్వరరావు (ఆర్ఎస్‌ఐ), జేవీఆర్ఎస్ సుబ్బరాజు (ఏఎస్‌ఐ), ఎండీ షఫీ (హెచ్‌సీ), ఎల్. బంగార్రాజు (హెచ్‌సీ), ఏటీవీ శివాజీ (పీసీ), ఎం. అప్పలరాజు (పీసీ), ఎం. వంశీకృష్ణ (పీసీ), వి. లీలాప్రసాద్ (పీసీ), వైఎన్ మూర్తి (పీసీ), వి.సాయిసురేశ్(పీసీ), కె.గురునాథరావు (హెచ్‌సీ), సీహెచ్. సత్యనారాయణ (పీసీ), కె. గంగాభవాని (ఉమెన్ పీసీ), ఎల్.జగదాంబ (ఉమెన్ పీసీ), డి.రాము (పీసీ), ఎస్. నాగేంద్రబాబు (పీసీ), బి. లక్ష్మి (ఉమెన్ పీసీ), టి. నాగేంద్రకుమార్ (పీసీ), ఎం.ప్రభావతి (ఉమెన్ పీసీ), డి.వాణికుమారి (ఉమెన్ పీసీ), సీహెచ్. భాస్కరావు (పీసీ), ఆర్.వెంకటరావు (పీసీ), పి.సత్యనారాయణ (ఏఆర్ ఎస్‌ఐ), జి.కుమారస్వామి (ఏఆర్ హెచ్‌సీ), కేఎస్ఎన్ మూర్తి (ఏఆర్‌హెచ్‌సీ), జి.జానకిరామ్ (ఏఆర్‌పీసీ), ఐ.రవి (ఏఆర్‌పీసీ), సీహెచ్.రమణ (ఏఆర్‌పీసీ), కె.జ్యోతి (ఏఆర్ ఉమెన్ పీసీ), వి.శ్రీనివాసరావు (హెచ్‌సీ), శ్రీరామ్మూర్తి (హెచ్‌సీ), ఏవీ త్రినాథరావు (ఏఎస్‌ఐ), జి. అర్జునరావు (హెచ్‌సీ), వి.వి.సత్యనారాయణ (హెచ్‌సీ), ఎస్. హనుమంతరావు (పీసీ), కెవి కిరణ్‌కుమార్ (హెచ్‌సీ), ఎస్‌వీ రామకృష్ణ (హెచ్‌సీ), పి. సంధ్యా (ఉమెన్ పీసీ), జి. సాయికుమారిదేవి (ఉమెన్ పీసీ), బేవర గోవిందరావు (పీసీ), కె. అనూష (ఉమెన్ పీసీ), ఎస్.రామకోటి (పీసీ), ఓ.త్రినాథరావు (హెచ్‌సీ), కె.రాములపూడి (హెచ్‌జీ), ఆర్.కిశోర్‌కుమార్ (హెచ్‌సీ), వి.పల్లవి (ఉమెన్ పీసీ), టి. వెంకటరమణ (డీపీవో జూనియర్ అసిస్టెంట్), కె.బాల సుబ్రహ్మణ్యం (డీపీవో జూనియర్ అసిస్టెంట్), సీహెచ్. వీరకృష్ణ (పబ్లిక్ ప్రాసిక్యూటర్), యు.వెంకటరావు (పబ్లిక్ ప్రాసిక్యూటర్). 16వ బెటాలియన్ నుంచి టి. రామకృష్ణ (ఆర్‌ఐ), టి.వైకుంఠం (ఆర్ఎస్‌ఐ), జిఎస్ఎస్ఆర్ గుప్తా (హెచ్‌సీ), ఏ.డిల్లేశ్వరరావు (హెచ్‌సీ), డి.బుల్లిబాబు (హెచ్‌సీ), కె.మురళి(పీసీ), వి.అసిరినాయుడు (పీసీ)లు అవార్డులు అందుకున్నారు.







ద్వితీయ బహుమతి పొందిన గిరిజన శాఖ శకటం, (ఇన్‌సెట్‌లో) విజేతలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్



తృతీయ బహుమతి పొందిన ఈపీడీసీఎల్ శకటం, (ఇన్‌సెట్‌లో) విజేతలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

రెవెన్యూ డిపార్టుమెంట్‌లో..

టి.విజయ్‌కుమార్ (తహసీల్దార్), బి.సుధాకర్‌రావు (డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్), ఎం.లలితాకుమారి (డిప్యూటీ తహసీల్దార్), ఎం.వెంకన్న (డీఐఓఎస్), టీవైఎన్‌వీవీ ఈశ్వరరావు (జూనియర్ అసిస్టెంట్), పి.వేణుగోపాలరాజు (ఆర్ఎస్ డీటీ), ఎ. రవికుమార్ (మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్), డి. లోవరాజు (జూనియర్ అసిస్టెంట్), ఎస్‌టీ రామకాసు (వీఆర్ఓ), ఎస్‌కే జిలానీ (వీఆర్ఓ).

నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ నుంచి...

జె.సూర్యనారాయణ (డీఏఓ), ఆర్.నరసింహమూర్తి (తహసీల్దార్), డాక్టర్ బి.వెంకటరమణ (తహసీల్దార్), కె.శంకరరావు (డిప్యూటీ తహసీల్దార్), టి. సత్తిరాజు (ఈడీఎంఓ), ఏఎస్ మణికంఠ (ఎస్ఆర్ అసిస్టెంట్), ఎం. సుజితా (కంప్యూటర్ ఆపరేటర్), జీవీ మణికుమార్ (వీఆర్ఓ), జి. రమేష్ (వీఆర్ఓ)

సర్వే అండ్ ల్యాండ్ రికార్డులో..

కె.బంగారుదేవి (డీఐవోఎస్), ఎస్‌కేఎం అన్సారీ (జూనియర్ అసిస్టెంట్), ఎ. శోభారాణి (విలేజ్ సర్వేయర్), బి.సత్తిబాబు (మండల డిప్యూటీ సర్వేయర్), డి.జగదీశ్(విలేజ్ సర్వేయర్), టి.సాయి (విలేజ్ సర్వేయర్).

పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌లో...

ఏసీహెచ్ఎస్ఎస్ రాజ్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్), సీహెచ్.రాజా (జూనియర్ అసిస్టెంట్), వి.దేముడుబాబు (ఎఫ్‌టీసీ), కె.రమేష్‌బాబు (పీఆర్ సెక్రటరీ), ఆర్. శివకుమార్ (పీఆర్ సెక్రటరీ)

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్‌లో...

టి.శ్రీనివాసరావు (డిప్యూటీ ఈఈ), ఏ.దీపికా (ఈఏ అసిస్టెంట్, జీఆర్-2), కోరుకొండ రాజు (డేటా ఎంట్రీ ఆపరేటర్)

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్టుమెంట్‌లో...

డి.శ్రీనివాసరావు(కానిస్టేబుల్), కె.జయశ్రీ (జూనియర్ అసిస్టెంట్), డి.నాగశంకరరావు (కానిస్టేబుల్)

ఆర్ అండ్ బీ డిపార్టుమెంట్‌లో...

ఆర్ఆర్ఆర్ విద్యాసాగర్ (డిప్యూటీ ఈఈ), కేఎస్ ప్రభు (అసిస్టెంట్ ఈఈ), బి.స్వామి (జూనియర్ అసిస్టెంట్).

మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌లో...

డాక్టర్ కె.చంద్రశేఖర్‌దేవ్ (డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్), డాక్టర్ ఎస్.కిరణ్ ప్రసాద్ (మెడికల్ ఆఫీసర్), ఎస్.లక్ష్మి (ఓఎస్), ఎస్ఎస్ తరుణ్‌కుమార్ (డీఈ ఆపరేటర్), ఎంపీవీ సూర్యనారాయణమూర్తి (డ్రైవర్).

కార్మికశాఖ కార్యాలయం..: కె.బాలకృష్ణ (అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్)

ఇంటిలిజెన్స్ డిపార్టుమెంట్..: ఎస్. గోవిందరావు (పీసీ)

హౌసింగ్ డిపార్టుమెంట్...: ఏవీవీఎస్ఎన్ రాజు (డిప్యూటీ ఈఈ), ఏ. జోగారావు (అసిస్టెంట్ ఇంజినీర్), పి.రవికుమార్ (డేటా ఎంట్రీ ఆపరేటర్), డి. తలుపుల నాయుడు (మండల ఇన్‌చార్జి), కె. కిశోర్‌కుమార్ (డేటా ఎంట్రీ ఆపరేటర్)

డీసీహెచ్ఎస్ డిపార్టుమెంట్‌లో...

డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు (డీసీహెచ్ఎస్), డాక్టర్ టీఎస్ఆర్ గౌతమ్ (సీఎస్ఎస్ ఆప్తా), వి.భారతి (స్టాఫ్‌నర్సు), పి.ఎరుకునాయుడు (జూనియర్ అసిస్టెంట్), బి. జ్యోతి (జీడీఏ)

ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో...

కె.రామలింగేశ్వరరావు (సూపరింటెండెంట్), పి. సత్యప్రసాద్ (ఏఎస్‌వో), కె. నరేశ్ (ఎంఈవో), నౌపడా శేషగిరికృష్ణ (లెక్చరర్).

అగ్నిమాపకశాఖలో...

వి.రాజేశ్వరరావు (స్టేషన్ ఫైర్ ఆఫీసర్), కె.రాము (ఫైర్‌మన్), పి.అప్పారావు (డ్రైవర్).

డ్వామాలో ...

మురళీకృష్ణ (ఏపీవో), కె.రమణాజీ (ఈసీ), కె.రమేశ్(సీవో), జె.లోవలక్ష్మి (ఎఫ్‌ఏ), వేచలపు అక్కునాయుడు (ఎఫ్‌ఏ)

డీఆర్‌డీఏలో ...

జి.డైజీ (పీఎం, ఐబీ), పి.రమణ (డిస్ట్రిక్ట్ పీఎం), జె.గణేశ్ (అడ్మినిస్ట్రేషన్, డీటీఎంయూ)

అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో...

కె.శ్రీధర్‌రావు (అసిస్టెంట్ డైరెక్టర్), పి.సత్యనారాయణ (ఎంఏవో), కె.అరుణ్‌కుమార్ (సీనియర్ అసిస్టెంట్), ఎం.రాకేష్ (వీఏ అసిస్టెంట్), డాక్టర్ ఎన్.సత్తిబాబు (సీనియర్ సైంటిస్ట్).

ఏపీఈపీడీసీఎల్‌లో...

పి.శ్రీనివాస్ (డిప్యూటీ ఈఈ), ఎస్.రామకృష్ణ (ఈఈ), ఏ. నూకరాజు (ఫోర్‌మెన్), బి.మనోజ్‌కుమార్ (అసిస్టెంట్ ఇంజినీర్), ఎం.సత్తిబాబు (లైన్ ఇన్‌స్పెక్టర్).

పశుసంవర్ధకశాఖలో...

డాక్టర్ బి.సౌజన్య (అసిస్టెంట్ డైరెక్టర్), డాక్టర్ కెహెచ్‌పీ మంజుషారాణి (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్), ఎన్. వరహాలబాబు (లైవ్ స్టాక్ అసిస్టెంట్)

జిల్లా పరిషత్‌లో...

పీవీఎన్‌జె ఆంజనేయులు (ఎంపీడీపీ), కె.ఉషశ్రీ (ఎంపీడీపీ), డి.సీతారామరాజు (ఏఓ), పి. రామ్‌కుమార్ (టైపిస్ట్).

ఉమెన్స్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్‌లో...

ఎండీ కాజా మొహిద్దీన్ (సీనియర్ అసిస్టెంట్), పి.వి జయలక్ష్మి (ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్), ఎస్. పుష్పాదేవి (సీడీపీవో)లు అవార్డులు అందుకున్నారు. వీరితో ఇతర డిపార్టుమెంట్లు నుంచి పలువురు అధికారుల సైతం అవార్డులను అందుకున్నారు.



విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



థింసా నృత్యం చేస్తున్న విద్యార్థినులు



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

▸ **జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర**

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీ సీఈవో నారాయణమూర్తి జాతీయ జెండాను ఎగురవేయగా, చైర్‌పర్సన్ సుభద్ర సెల్యూట్ చేశారు. అనంతరం ఆమె గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీన చైర్‌పర్సన్ సుభద్ర

డీసీసీబీలో ..

మర్రిపాలెం వుడా కాలనీలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సీఈఓ డీవీఎస్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



డీసీసీబీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన దృశ్యం

అభివృద్ధి, సంక్షేమంతో ప్రగతి బాట

... 3వ పేజీ తరువాయి

అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనించే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రజలకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఉత్సాహంగా వేడుకలు

ఎన్‌టీఆర్ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ విజయ్‌కృష్ణన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పోలీస్ పరేడ్‌ను పరిశీలించారు. పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా తానాం విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న శకటాలు

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల శకటాలు ఆకట్టుకున్నాయి. పోలీస్, గ్రామీణాభివృద్ధి సంస్థ, ఏపీఐఐసీ, ఆరోగ్యశాఖ, వ్యవసాయ, మత్స్య, పశుసంవర్థక, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్, గిరిజన, ఎక్సైజ్, రవాణాశాఖ, పౌరసరఫరాలు, విపత్తుల నిర్వహణశాఖలు అమలు చేస్తున్న పథకాలపై శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, మత్స్య, పశుసంవర్థక శకటానికి ప్రథమ బహుమతి, గిరిజన సంక్షేమానికి ద్వితీయ, ఏపీఈపీడీసీఎల్‌కు తృతీయ బహుమతులు లభించాయి. ఈ సందర్భంగా పలు శాఖలు నిర్వహించిన ఎగ్జిబిషన్‌ల స్టాల్స్, వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పలువురికి బహుమతుల ప్రదానం

విన్యాసాలు ప్రదర్శించిన డాగ్ స్క్వాడ్‌కు ప్రత్యేక బహుమతి అందజేశారు. 2024 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కోటిపల్లి సత్య ధనస్వాతి, పాయకరావుపేట మండలం జడ్పీ హైస్కూల్, గుంటపల్లి విద్యార్థిని గట్టెం శ్రీలేఖ, జాన లలితాభవాని, పరవాడ మండలం జడ్పీ హైస్కూల్, వాడచీపురుపల్లి విద్యార్థి దూడ రఘు, అనకాపల్లి జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థిని కరణం సంజనలను అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. జాతీయ సైన్స్‌ఫేర్‌కు ఎంపికైన నక్కపల్లి జడ్పీ బాలుర హైస్కూల్ విద్యార్థి జయవర్ధన్, విద్యార్థికి గైడుగా వ్యవహరించిన జి.సుమబిందు, జిల్లా కోఆర్డినేటర్ పి.రాజారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుహిన్ సిన్హా, సంయుక్త కలెక్టర్ ఎం.జాహ్నవి, ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృధ్వీరాజ్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ మళ్ల సురేంద్ర, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ, ఆర్‌డీవోలు షేక్ అయిషా, వీవీ.రమణ, పాల్గొన్నారు.



వ్యవసాయ శాఖ శకటం ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా ఆ శాఖ అధికారులకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్

అనకాపల్లి రూరల్ సీఐకి విశిష్ట పురస్కారం

కొత్తూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : గంజాయి సరఫరాకు ఆరుగురు అమాయక గిరిజనులను కిడ్నాప్ చేసి, నిర్బంధించిన కేసును ఛేదించినందుకు అప్పటి జీకేవీధి, ప్రస్తుతం అనకాపల్లి రూరల్ సీఐగా పనిచేస్తున్న జి.అశోక్‌కుమార్‌ను యూనియన్ హోం మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్-2023తో కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఇక్కడ సత్కరించారు. అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియంలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అశోక్‌కుమార్ ఈ మెడల్‌ను అందుకున్నారు.



సీఐ అశోక్‌కుమార్‌కు మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న కలెక్టర్, ఎస్పీ

సరుగుడు తోటలపై గొడ్డలి వేటు

... 3వ పేజీ తరువాయి

మొదలుపెడతామని చెప్పారని, సుమారు 20 సంవత్సరాలు కావస్తున్నా అటవీశాఖాధికారులు మాత్రం సరుగుడు తోటను నరకడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. సరుగుడు మొక్కలు పెద్ద పెద్ద మానులుగా తయారైనా వాటిని నరకడానికి అటవీ శాఖాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దీంతో లక్షలాది రూపాయల విలువైన కలపను అక్రమార్కులు అక్రమంగా తరలించుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అటవీశాఖాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వనసంరక్షణ సమితి సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే..



అధికారుల నిర్లక్ష్యం వల్లే తీర ప్రాంతంలోని వృక్ష సంపద తరలిపోయింది. తీరప్రాంతం కోతకు గురవుతున్నది. సుమారు 20 సంవత్సరాల కిందట మత్స్యకారులు కష్టపడి పెంచిన చెట్లను అటవీ శాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు అక్రమార్కులు నరికి తరలించుకుపోతున్నారు. అటవీశాఖాధికారులు కనీసం వాటి గురించి పట్టించుకోలేదు. ఇంత వరకు వేలం నిర్వహించలేదు.

- సూరాడ త్రినాథ్, వెంకటనగరం

విశాఖలో మంత్రి నారా లోకేశ్

... 3వ పేజీ తరువాయి

ఓ ప్రయాణికురాలు తన పాపను లోకేశ్‌కు అందజేసి ఆశీర్వదించాలని కోరగా ఆయన నవ్వుతూ తీసుకున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి నగరంలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్న మంత్రికి భీమిలి, విశాఖ తూర్పు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు స్వాగతం పలికారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మంత్రి లోకేశ్‌ను కలిశారు. గత ఏడాది మైదాన ప్రాంతం నుంచి ఎక్కువమందిని ఏజెన్సీకి బదిలీ చేశారని, ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ తమను తిరిగి మైదానానికి బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా మంత్రి లోకేశ్ సోమవారం సాక్షిపై వేసిన పరువునష్టం కేసు విచారణలో జిల్లా కోర్టుకు హాజరుకానున్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	140.00
విత్ స్కిన్	250.00
స్కిన్ లెస్	260.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	485
విజయనగరం	489
శ్రీకాకుళం	489